సంపుటి :02 సంచిక :112 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శుక్రవారం 20, జూన్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 27

గరిష్టం : 34

## కోర్టులకు బాంబ్ బెదిరింపులు

బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు

ఆరు డిటోనేటర్లు గుర్తింపు

02



# అయినవాళ్లే కాలయముళ్లు


## ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరుస హత్యలు

- తమ బంధువులు, కుటుంబ సభ్యులపై దాడులు
- ఆస్తి తగాదాలు, వివాహేతర సంబంధాలే కారణం
- వరుస ఘటనలతో ఉలిక్కిపడుతున్న జనం
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న కేసులు

ఓ వివాహితుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్నదని మందలించిన తండ్రి హత్యకు కుమార్తె పథకం రచించింది. ఏకంగా ప్రియుడితో పాటు కుటుంబ సభ్యుల సహకారంతో తండ్రిని తాళ్లతో బంధించి పాశవికంగా దాడి చేసి హత్య చేశారు. దారుణమైన ఈ ఘటన ఈ నెల 18న మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జెండాల తండాలో చోటుచేసుకున్నది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

04



బంగారు ఆభరణాలు, డబ్బు కోసం ప్రణయ్ అనే వ్యక్తి తన మేనత్త స్వరూపపై డంబెల్స్ దాడి చేసి హత మార్చిన ఘటన గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్ స్తంభంపల్లిలో కొద్ది రోజుల క్రితం చోటుచేసుకున్నది.

ఆస్తి తగాదాల నేపథ్యంలో పినతల్లిని గొడ్డలితో దారుణంగా నరికి భూపాల్ రెడ్డి అనే వ్యక్తి హత్య చేశాడు. ఇది ఈ నెల 11న హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం పెగడపల్లిలో జరిగింది.

వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ ప్రియుడితో కలిసి డాక్టర్ అయిన తన భర్తను వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య చేయించిన ఘటన కొద్ది నెలల క్రితం జరిగింది.

వివాహేతర సంబంధం నెరపుతున్నదనే వేధింపులను తాళలేక కూల్‌డ్రింక్‌లో విషం పెట్టి భార్య లకావత్ కవిత తన భర్త బాలును హతమార్చిన ఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పోటియాతండాలో చోటుచేసుకున్నది. ఈ ఘటన గతేడాది జరిగింది. కేసులో నిందితురాలు కవితకు వరంగల్ జిల్లా కోర్టు జీవితఖైదు విధించింది.

తనకు భూమి రాసిస్తానని రాసివ్వకుండా జాప్యం చేస్తున్నాడనే కోపంతో నరేశ్ తన మామ గట్టయ్యపై గొడ్డలితో దాడి చేశాడు. ఈ ఘటన మహబూబాబాద్ మండలం వీఎన్ లక్ష్మీపురంలో ఈనెల 11న చోటుచేసుకున్నది. ఘటనలో తీవ్రగాయాలపాలైన మామ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన పరిస్థితి విషమంగా ఉంది.



# తాడోపేడో తేల్చాల్సిందే

- ఈ పాపాలను ఎక్కువ కాలం మోయలేం
- అడ్డగోలుగా రోడ్లపై మాట్లాడటం మంచి పద్ధతి కాదు
- పార్టీకి నష్టం కలుగుతుంటే బాధ అనిపిస్తుంది
- కొండా మురళి వ్యాఖ్యల నేపథ్యంలో ఎమ్మెల్యే నాయిని
- ఆయన క్యాంపు కార్యాలయంలో ఐదుగురు ఎమ్మెల్యేలు అత్యవసర భేటీ
- పాల్గొన్న నాయిని, కడియం, రేవూరి, గండ్ర, కేఆర్ తదితరులు
- పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయం
- పరిశీలకులను నియమించనున్నట్లు టీపీసీసీ వెల్లడి
- కాంగ్రెస్ లో దుమారం రేపిన కొండా మురళి కామెంట్స్

02



## ఐదు రోజుల కస్టడీకి ఈఈ నూనె శ్రీధర్

అవినీతి నిరోధకశాఖ కోర్టు తీర్పు

02



## కన్నీటితో కడసారి వీడ్కోలు

- వెలిశాలలో గణేష్ అంత్యక్రియలు
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, పలువురు నివాళి

05

## బంగారు బోనం రగడ

- 22న బోనం సమర్పణకు ఏర్పాట్లు
- దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ నిర్ణయం
- ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈవో ప్రెస్‌మెట్

05

# పసుపునకు మద్దతు ధర ప్రకటించాలి

**- ఈ నామ్‌ను రద్దు చేయాలి**

**- రైతు సంఘాల డిమాండ్**

అక్షరదర్బార్, వరంగల్: పసుపునకు రూ.25 వేలు మద్దతు ధర ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం, అఖిలభారత రైతుకూలీ సంఘం(ఏఐకేఎంఎస్) నాయకుల ప్రతినిధి బృందం వరంగల్ గ్రెయిన్ మార్కెట్‌ను సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత రెండు రోజులుగా మార్కెట్లోని పసుపు యార్డులో తమ ఉత్పత్తులను వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని రైతులు రైతు సంఘాల నాయకులతో వాపోయారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ నామ్ పద్ధతి ద్వారా వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని, దేశవ్యాప్తంగా ఈ విధానం అనుసరించడం ద్వారా రైతులకు లాభం కంటే నష్టం ఎక్కువ జరుగుతుందని అన్నారు. ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా జరిగే పద్ధతి వ్యాపార వర్గాలకే లాభం చేకూర్చే విధంగా ఉందని అన్నారు. ఈనామ్ అమలును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ నామ్ విధానాన్ని రద్దు చేసి గతంలో మాదిరిగానే వేలంపాట విధానాన్ని అమలు చేయాలని రైతు సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.





# తాడోపేడో తేల్చాల్సిందే



- **ఈ పాపాలను ఎక్కువ కాలం మోయలేం**
- **అడ్డగోలుగా రోడ్లపై మాట్లాడటం మంచి పద్ధతి కాదు**
- **పార్టీకి నష్టం కలుగుతుంటే బాధ అనిపిస్తుంది**
- **కొండా మురళి వ్యాఖ్యల నేపథ్యంలో ఎమ్మెల్యే నాయిని**
- **ఆయన క్యాంపు కార్యాలయంలో ఐదుగురు ఎమ్మెల్యేలు అత్యవసర భేటీ**
- **పాల్గొన్న నాయిని, కడియం, రేవూరి, గండ్ర, కేఆర్ తదితరులు**
- **పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయం**
- **పరిశీలకులను నియమించనున్నట్లు టీపీసీసీ వెల్లడి**
- **కాంగ్రెస్ లో దుమారం రేపిన కొండా మురళి కామెంట్స్**

**అక్షరదర్బార్, హనుమకొండ:**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. నేతలు నోటికి వచ్చినట్లు ఏది పడితే అది మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. కులం కార్డు అడ్డు పెట్టుకొని నచ్చినట్లుగా మాట్లాడదామంటే కుదరదని.. అలా చేస్తే పాపాలు పోతాయా అంటూ కొండా మురళిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పార్టీకి నష్టం కలుగుతుంటే తమకు బాధ కలుగుతుందని, ఈ నేపథ్యంలో పార్టీ తాడోపేడో తేల్చాల్సిందేనని కామెంట్ చేశారు. గురువారం వరంగల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సొంత పార్టీ నేతలైన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డిపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అదే రోజు సాయంత్రం ఈ విషయం పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్ళింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కొండా మురళి చేసిన హాట్ కామెంట్స్ పై ఆరా తీసింది. ఈ క్రమంలో శుక్రవారం వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అధికార పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు అత్యవసరంగా భేటీ అయ్యారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు ఆఫీసులో శుక్రవారం ఈ సమావేశం జరిగింది. రాజేందర్ రెడ్డి సహా స్టేషన్ ఘణపురం, పరకాల, వర్ధన్నపేట, భూపాలపల్లి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావుతో పాటు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. ప్రధానంగా గురువారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డిపై చేసిన విమర్శలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. కొండా దంపతులు వారి నియోజకవర్గంలోనే కాకుండా ఇతర నియోజకవర్గాల్లో కూడా కలగజేసుకుంటున్నారని, ఫలితంగా వివిధ అంశాల్లో ఇబ్బంది పడాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యేల సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. కొండా విషయంలో సీరియస్‌గా ముందుకు వెళ్లాల్సిందేనని, అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యేల సమావేశంలో నిర్ణయం జరిగినట్లు తెలిసింది. సమావేశం అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కొండా మురళి కామెంట్స్ పై ఆయన స్పందిస్తూ ఇబ్బందులు ఏమైనా ఉంటే పార్టీ నాయకత్వానికి చెప్పుకోవాలని అన్నారు. ఇలా అడ్డగోలుగా రోడ్లపై మాట్లాడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. ఈ పాపాలను తాము ఎక్కువ కాలం మోయలేమని చెప్పారు. పార్టీ అధినాయకత్వం ఈ అంశంపై వెంటనే దృష్టి సారించాలని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో గొడవ పెట్టాలని చూస్తున్నారని, ఇందులో తాడోపేడో తేల్చాల్సిందేనని అన్నారు. పార్టీకి నష్టం కలుగుతుందంటే తమకు బాధ కలుగుతుందని, ఎమ్మెల్యేల నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. అందరం కలిసి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని నాయిని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వ్యాఖ్యల దృష్ట్యా తలెత్తిన వివాదంపై త్వరలోనే పరిశీలకులను నియమిస్తామని టీపీసీసీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పరిశీలకులు ఇచ్చే సమగ్ర నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# ఛత్తీస్ గడ్ లో ఎన్ కౌంటర్

**మహిళా మావోయిస్టు మృతి**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఛత్తీస్ గడ్ లో శుక్రవారం తెల్లవారుజామున మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతిచెందింది. తెలిసిన వివరాల ప్రకారం.. కాంకేర్ జిల్లాలోని అమతోలా_ కల్పార్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని సమాచారం అందుకున్న పోలీస్ ఉన్నతాధికారులు ఆ ప్రాంతంలో భారీగా డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్ (డీఆర్జీ), బార్డర్ సెక్యూరిటీ ఫోర్సెస్ (బీఎస్ఎఫ్) దళాలను మోహరింపజేశాయి. జవాన్లు ఆ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా వారికి మావోయిస్టులు తారసపడి కాల్పులకు దిగారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులకు దిగారు. రెండు వర్గాల మధ్య 20 నిమిషాల పాటు భీకరమైన పోరు జరిగింది. ఘటనా స్థలంలో ఒక మహిళా మావోయిస్టు మృతదేహాన్ని గుర్తించారు.

# ఐదు రోజుల కస్టడీకి ఈఈ నూనె శ్రీధర్

**- అవినీతి నిరోధకశాఖ కోర్టు తీర్పు**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఆదాయానికి మించి అక్రమాస్తుల కేసులో కరీంనగర్ చొప్పదండి ఇరిగేషన్ డివిజన్ ఈఈ నూనె శ్రీధర్ను ఐదు రోజుల కస్టడీకి అవినీతి నిరోధకశాఖ కోర్టు అనుమతించింది. గతంలో ఆయన కాళేశ్వరం పరిధిలోని 6, 7, 8 ప్యాకేజీలను పర్యవేక్షించారు. ఆ సమయంలో ఆయన భారీగా అక్రమాస్తులు కూడబెట్టారనే అభియోగంపై, ఇటీవల ఏసీబీ అధికారులు ఏకకాలంలో 11 చోట్ల దాడులు నిర్వహించారు. శ్రీధర్ నివాసాలు, బంధువులు, సన్నిహితుల ఇండ్లలో సోదా చేసి రూ.150 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించారు. మొన్నటివరకు శ్రీధర్ హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన్ను, ఏసీబీ అధికారులు ఐదురోజుల కస్టడీ కోసం కోర్టును ఆశ్రయించారు.

# కోర్టులకు బాంబ్ బెదిరింపులు

**- బాంబ్ స్క్వాడ్తో తనిఖీలు**

**- ఆరు డిటోనేటర్లు గుర్తింపు**

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ, వరంగల్ జిల్లా న్యాయస్థానాలకు బాంబు బెదిరింపు కాల్ రావడం కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తి న్యాయస్థానాల్లో బాంబు పెట్టామంటూ శుక్రవారం డయల్ 100కు బెదిరింపు కాల్ చేశారు. వెంటనే కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బాంబు స్క్వాడ్ సాయంతో తనిఖీ చేశారు. న్యాయస్థానాల పరిధిలో ఆరు డిటోనేటర్లు గుర్తించారు. దీంతో న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఫిర్యాదుదారులు ఆందోళనకు గురయ్యారు. ఇటీవల కాలంలో ఇలా బాంబు బెదిరింపు కాల్ రావడం ఇది మూడోసారి కావడం గమనార్హం.

# బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాకుండా కుట్రలు

**సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి**

అక్షరదర్బార్, మహబూబాబాద్ : నాడు బయ్యారం ఉక్కు పరిశ్రమకు అనుకూలంగా ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటై అధికార ద్రోహంతో పరిశ్రమను ఏర్పాటు కాకుండా చేశాయని మహబూబాబాద్ జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి బి విజయ సారథి అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై చేసిన ఉద్యమం సందర్భంగా పెట్టిన అక్రమ కేసులో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కోర్టుకు సీపీఐ పార్టీ మహబూబాబాద్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శంతన్ రామరాజు, మిర్యాల మల్లికార్జున్, గుంజే హనుమంతులతో కలిసి కోర్టుకు హాజరైన విజయ్ సారథి మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ, నాడు తెలంగాణ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కేసీఆర్ లు ఒక్కటై చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారన్నారు. అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నా, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్నా కూడా రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన ద్రోహులు బీఆర్ఎస్, బీజేపీలే అని అన్నారు.



# చినుకు జాడేది!

- వర్షాలు లేక మొలకెత్తని పత్తి విత్తనాలు
- ఆందోళనలో అన్న దాతలు

అక్షర దర్బార్,శాయంపేట : వర్షాల కోసం రైతులు, ప్రజలు ఆశగా ఎదురుచూస్తు న్నారు. వానాకాలం సాగుకు సమయత్తం అవుతున్న రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కొన్ని రోజులుగా మేఘాలు ఊరిస్తున్నాయే తప్ప చినుకు రాలడం లేదు. అక్కడక్కడ రెండు మూడు చినుకులు పడి ఇక చాలు అన్నట్టుగా మొఖం చాటేస్తున్నాయి. దీంతో రైతుల్లో తీవ్ర నిరాశ నెలకొంది వానాకాలం సాగు పనులు ఆరంభం కావాల్సిన పరిస్థితుల్లో వానలు జాడ



లేకుండా పోయాయి వర్షాలు లేకపోవడంతో ముందస్తుగా వేసుకున్న పత్తి విత్తనాలు భూమిలోనే తేమశాతం పూర్తిగా తగ్గిపోయి పత్తి విత్తనాలు మొలకె త్తిన పరిస్థితి ఏర్పడుతుంది. వర్షాలు లేక పత్తి విత్తనాలు భూమిలోనే మాడిపో తున్నాయి.కొన్ని చోట్ల మొలకకు వచ్చిన పత్తి విత్తనాలు వర్షాలు లేక వాడి పోతున్నాయి. మరి కొంతమంది రైతుల దగ్గర విత్తనాలు, ఎరువులు అందుబా టులో ఉన్న వానలు కురవక పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ఇప్పటికైనా వానదేవుడు కరుణించాలని రైతులు వేడుకుంటున్నారు.

### పత్తి గింజలు మొలకెత్తలేదు

**-మాలోతు తిరుపతి, రైతు**



ముందుగా కురిసిన వర్షానికి పత్తినాటినం రెండు మూడు వారాల నుంచి వర్షాలు లేకపోవడంతో పత్తి గింజలు మొలకె త్తలేదు వర్షాలు పడకపోతే విత్తనాలు మాడిపోతాయని ఆందోళనగా ఉంది.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు


**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



అక్షర దర్బార్, దుగ్గొండి/నల్లబెల్లి : ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలన్నీ రాజకీయాలకతీతంగా అర్హులకు అందిస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం నర్సంపేట నియోజకవర్గంలోనీ దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామంలో, నల్లబెల్లి మండలం రేలకుంట నందిగామ, ముచింపుల, గ్యాదుచెక్కలపల్లి గ్రామాలలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి అర్హులందరికీ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు అర్హులైన వారందరినీ సంక్షేమ పథకా లకు ఎంపిక చేయాలన్నారు. గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న భూ సమస్య లను భూభారతిలో పరిష్కరించుకుని పట్టాలు పొందాలన్నారు . ఈ కార్యక్ర మంలో నల్లవెల్లి ,దుగ్గొండి మండలం పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదిత రులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ విద్యా సదస్సుకు ఏపీఎం గుజ్జుల

అక్షర దర్బార్, దుగ్గొండి : కెనడాలోని టొరంటోలో జరగ నున్న అంతర్జాతీయ విద్యా సదస్సుకు జాతీయ యువజన అవార్డు గ్రహీత, ఏపీఎం గుజ్జుల రాజ్ కుమార్ ఎంపిక య్యాడు. కెనడా దేశంలోని టొరంటోలో జరగనున్న యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకే షన్ కాన్ఫరెన్స్ అక్టోబర్ 3 నుండి 6 వరకు జరిగే విద్యా సదస్సుకు భారత్ నుండి గుజ్జుల రాజ్ కుమార్ ఆహ్వానం అందు




కున్నారు ఈ సదస్సుకు ప్రపంచ దేశాల నుండి వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రముఖులు పాల్గొంటారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ సూత్రాల గురించి వివరిస్తూ యునైటెడ్ నేషన్స్ ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడానికి ఈ సదస్సు దోహ దపడుతుందన్నారు. కాగా, రాజ్ కుమార్ ఎంపిక కావడం పట్ల మండలాధికారులు, ప్రజలు, విద్యాధికా రులు అభినందించారు.

# రేపు అంతర్జాతీయ యోగా డే




అక్షర దర్బార్, పరకాల : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం పతంజలి యోగా పరకాల శాఖ ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో యోగా దినోత్సవం నిర్వహించడం జరుగు తుందని, పతంజలి యోగా ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాలుగా యోగా డే నిర్వహి స్తున్నామని, పదిహేను రోజులుగా పరకాల లోని గణపతి డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రతిరోజూ యోగా గురువు కొలుగూరి రాజే శ్వరరావు ఆధ్వర్యంలో తరగతులు జరుగుతు న్నాయి. వ్యవసాయ మార్కెట్లో యోగా దినోత్సవం నిర్వహణకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొం టారని ప్రజలందరూ పాల్గొని యోగా దినో త్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అధ్యక్షుడి ఎన్నిక



అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరు మలగిరి గ్రామంలో శ్రీ భుగులోనీ వేంకటే శ్వర ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా మచ్చిక తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం యునియన్ సభ్యులంతా సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మచ్చిక తిరుపతి, కోశాధికా రిగా సిరంగి సతీష్, ఉపాధ్యక్షుడిగా బోయిని రాములును ఎన్నుకున్నారు. కార్య క్రమంలో యూనియన్ సభ్యులు మచ్చిక రాజ్ కుమార్, కడారి జనార్ధన్, పర్ష శ్రీను,కు క్కల తిరుపతి, ఈర్ల సామి,ములగుండ్ల నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గడ్డి మందు విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు




అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం నిషే ధించిన నకిలీ గడ్డి మందులను అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మొగుళ్ళ పల్లి ఎస్సై బోరగల అశోక్ విలేకరులకు తెలిపారు, వివరా ల్లోకి వెళితే మండల కేంద్రంలోని వినాయక ఫర్టిలైజర్స్ యజమాని ఇరుపాల రాజేశ్వరరావు అనే వ్యక్తి ప్రభుత్వం నిషేధించిన స్మాల్ డ్రై ఫాస్పేట్ కంపెనీకి చెందిన గ్లైపోసెట్ 419 ఎస్ఎల్ అను గడ్డి మందు (40) బాటిల్స్ ఒక్కొక్క బాటిల్ ధర రూ.900 మొత్తం రూ.26 వేల విలువైన బాటిళ్లను రాజేశ్వరరావు ప్రక్క షాపులో దాచిపెట్టి వాటిని ప్రజలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నాడని పోలీసు లకు అందిన పక్కా సమాచారంతో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పట్టు కున్నారు, వ్యవసాయ శాఖ అధికారి పి సురేందర్ రెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేశ్వరరావు, టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన అంబాల పైడయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మొగుళ్లపల్లి ఎస్సై బోరగల అశోక్ తెలిపారు.

# మోడీ కృషితోనే వికసిత్ భారత్

**బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



అక్షర దర్బార్, నల్లబెల్లి : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషితోనే వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సేవా - సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణ యాలను, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేలా మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీను గారు,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్ గారు, మహబూబాబాద్ పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు గారు,వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి గారు,మండల కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ



అక్షర దర్బార్, కేసముద్రం : మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేసముద్రం మున్సి పాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడి నప్పటి నుంచి పాలన గాడి తప్పిందన్నారు. ఫుల్ టైం కమిషనర్ లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. విలీన గ్రామాలలో వీధిలైట్లు వెలగక పోవడంతో బయటకు రావాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాసు సాయిచరణ్, ఎస్కే ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికలకు పల్లి పట్టీల పంపిణీ

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ల పరిధిలో గల కిషోర్ బాలికలకు శుక్రవారం మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడి సెంటర్లో జూకల్లు గ్రామంలో ఇందిరమ్మ అమృతం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలతో కూడిన పల్లి పట్టీల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి గారు హాజరైనారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలకు రక్తహీనత, పోషకాహార లోపాన్ని, తగ్గించుటకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శిశుసంక్షేమ శాఖ మినిస్టర్ సీతక్క గారు, చిరుధాన్యాలతో కూడిన పల్లి పట్టి ని జిల్లా కలెక్టర్ గారు, డిడబ్ల్యూఓ మల్లీశ్వరి గారు ఆదేశానుసారం అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న బాలికలందరికీ నెలకు రెండు ప్యాకెట్లు చొప్పున మొత్తం 30 పీసులు రోజు ఒకటి చొప్పున తినడానికి పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు ఎంఈఓ గారు మాట్లాడుతూ పిల్లలు చదువులు క్రీడారంగం ముందు రోజుల్లో ఒక మంచి ఉద్యోగంలో కానీ ఎందులోనైనా రాణించాలి అంటే ఆరోగ్యమే మహాభాగ్యము కాబట్టి ఈ చిన్న వయస్సు నుండే ఆహార విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిల్లల బరువు ఎత్తు చూసి ఆరోగ్యశాఖ సిబ్బంది సుమలత,జయలత ANM లద్వారా రక్త పరీక్షలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల ఆరుగురు టీచర్స్,జూకలు అయిదుగురు టీచర్స్, చిట్యాల స్కూల్ HM రఘుపతి గారు, జూకల్ ఇంచార్జి హెచ్ ఎం రాధిక గారు,టీచర్ నీలిమ గారు, సునీత గారు, మమత గారు, స్వరూప గారు, ఉమాదేవి గారు, రూప శ్రీ గారు,ఆశ వర్కర్స్ హాజరైనారు..





# ఎడ్లపల్లి అడవుల్లో అవుపై పులి దాడి

**భయాందోళనకు గురవుతున్న ప్రజలు**

**జాడ కోసం అటవీ శాఖ అధికారుల అన్వేషణ**



అక్షర దర్బార్ మల్హర్ : కొయ్యూర్ రేంజ్ పరిధి అడవుల్లో పులి సంచారం చేస్తోందని పశువుల కాపర్లు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇటీవల కొయ్యూర్ అటవీశాఖ అధికారులు హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన గుర్రం లింగయ్యకు చెందిన అవుపై పులి దాడిచేసి చంపిన సంఘటన బొగ్గులవాగు ప్రాజెక్టు అడవుల్లో శుక్రవారం వెలుగులోకి వచ్చింది.దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.విషయం తెలుసుకున్న కొయ్యూరు అటవీ శాఖ అధికారి రాజేశ్వర్ రావు తో కలిసి సిసిఎఫ్ఓ ప్రభాకర్ రెడ్డి, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పులి పాద ముద్రలు గుర్తించి ఆవును చంపింది పులి అని నిర్ధారించారు. కొయ్యూరు, రుద్రారం, కిషన్ రావుపల్లి, పెద్దతూండ్ల, శాత్రజ్ పల్లె, తాడిచర్ల గ్రామాల ప్రజలు బిక్కుమంటున్న పరిస్థితి నెలకొంది. పులి సంచారంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. పశువుల కాపరులు, ప్రజలు అటవీ ప్రాంతంలోకి వెల్లవద్దని పులి అనవాలు కనిపిస్తే సమాచారం అందించాలని తెలిపారు. పులి దాడిలో హతమైన ఆవు కాళేబరాన్ని పంచనామా నిర్వహించారు. బాధిత రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని అటవీశాఖ అధికారులు హామీ ఇచ్చారు

# వెలిశాలలో గణేష్ అంత్యక్రియలు

- **కన్నీటితో కడసారి వీడ్కోలు**
- **ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాళి**





అక్షరదర్బార్, చిట్యాల: ఎన్ కౌంటర్ లో మృతి చెందిన గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో శుక్రవారం జరిగాయి. మృతదేహానికి పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల ప్రజాసంఘాల నేతలు మావోయిస్టు పార్టీ సాంప్రదాయలు గణేష్ అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో నివాళులర్పించారు. కన్నీటితో కడసారి వీడ్కోలు పలికారు. ఆంధ్ర ప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్లో మావోయిస్టు పార్టీ చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులు గణేష్ పార్థివదేహాన్ని స్వగ్రామమైన వెలిశాలకు తరలిస్తున్న క్రమంలో మృతదేహం చిట్యాల మండల కేంద్రం నుండి వెళుతున్న విషయం తెలుసుకున్న ప్రజలు పెద్ద ఎత్తున చౌరస్తాకు చేరుకొని మృతదేహాన్ని తరలిస్తున్న వాహనాన్ని నిలిపివేశారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 40 సంవత్సరాల పాటు అజ్ఞాత జీవితం గడుపుతూ పేదలు బడుగులు బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం మడమతిప్పని పోరాటాలు చేసి కేంద్ర కమిటీ సభ్యుని హోదా వరకు ఎదిగిన రవన్న ఎన్కౌంటర్ పేర మృత్యువాత పడడం తమను కలిసి వేసిందని పలువురు అన్నారు. గాజర్ల గణేష్ జోహార్ జోహార్ అంటూ కామ్రేడ్ గణేష్ జోహార్ రవి అమర్ రహే అంటూ పలు రకాల నినాదాలు చేశారు చిట్యాల మండలానికి సుపరిచితుడైన రవన్నను తలుచుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. ఈ క్రమంలో మృతుని సోదరుడు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బూటకపు ఎన్కౌంటర్లో రవన్నను కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా చంపిందంటూ ఆరోపించారు. చనిపోయిన గణేష్ పార్థివ దేహాన్ని తీసుకునేందుకు పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన దుర్గతి పట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కడసారి చూపులు సైతం చూసుకొని విధంగా రాక్షస రాజ్యం పైశాచికత్వంతో మృతదేహాన్ని కుళ్ళ బెట్టి తమకు అర్ధరాత్రి అందించారని ఆయన చమ్మగిల్లిన కళ్ళతో చెప్పారు. ప్రజలకు సమస్యలు ఉన్నంతకాలం, నిరుపేదలు దోపిడికి గురవుతున్నంతకాలం విప్లవం సజీవంగానే ఉంటుందన్నారు. అనంతరం రవన్న పార్థివ దేహాన్ని తరలించారు. స్వగ్రామైన వెలిశాలలో అంత్యక్రియలు జరిగాయి అంతిమయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**- నివాళులర్పించిన ప్రముఖులు**

గాజర్ల రవి అలియాస్ గణేశ్, ఉదయ్ మృతదేహానికి వెలిశాల వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చిన అభిమానులు, గ్రామస్తులు, ప్రజలు, విప్లవ కళాకారులు, కవులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నివాళులు అర్పించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జనశక్తి చర్చల ప్రతినిధి అమర్, అరుణోదయ కళాకారుల సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, విప్లవ సంఘ నేతలు గాదె ఇన్నయ్య, చెరుకు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డి, మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, సట్ల రవి, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసి పులి తిరుపతిరెడ్డి, అమరుల బంధు మిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మ, ఉపాధ్యాక్షురాలు శోభ, పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాదన కుమార స్వామి, సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దామెర గట్టయ్య, జగన్, పుట్ట రాజన్న, కిరణ్, బారతక్క, చలపతి నివాళులు అర్పించారు.

# బంగారు బోనం రగడ

- **22న బోనం సమర్పణకు ఏర్పాట్లు**
- **దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ నిర్ణయం**
- **ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈవో ప్రెస్ మీట్**
- **ఆలయ పరిధిలో బోనం సంస్కృతి లేదని స్థానికుల అభ్యంతరం**
- **జంతుబలి, మద్యానికి చోటు ఉంటుందని అనుమానం**
- **సీఎం దృష్టికి సమస్య : పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: వరంగల్లోని భద్రకాళి ఆలయంలో ఈ నెల 22న అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తానని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇటీవల రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. దీనిలో భాగంగానే ఆలయ ఈవో, అర్చకులు ప్రెస్మీట్ పెట్టి మరీ బోనం వేడుకలకు అన్ని సిద్ధమయ్యాయని చెప్పుకొచ్చారు. ఈ అంశం స్థానికంగా వివాదాస్పదమైంది. భద్రకాళి అమ్మవారికి అనాదిగా బోనం సమర్పించే సంస్కృతి లేదని, సాధారణంగా గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మకు మాత్రమే బోనం సమర్పిస్తారని, భద్రకాళికి ఆగమశాస్త్రాల ప్రకారం నివేదన, ఆరాధన, నైవేద్యం సమర్పిస్తారని భక్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ దేవతలకు బోనం సమర్పించే సమయంలో జంతు బలి చేయడం, మద్యం తాగడం వంటివి ఉంటాయని.. బోనం సమర్పించే సమయంలో అలాంటివి జరిగే అవకాశం ఉందని, ఒకవేళ అవి జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అమ్మవారిని శాకంబరి దేవీగాను భక్తులు కొలుస్తారని, అలాంటి దేవత ఆలయ ప్రాంగణంలో జంతుబలి జరిగితే పరిస్థితి ఏంటని అడుగుతున్నారు. మరోవైపు ఈ వివాదంపై మంత్రి కొండా సురేఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఆమె ఎలా స్పందిస్తారనేది వేచి చూడాల్సిందే.

**- సీఎం దృష్టికి సమస్య..**

మంత్రి కొండా సురేఖ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి మీడియాతో మాట్లాడారు. భద్రకాళి ఆలయంలో బంగారు బోనం సమర్పణపై మంత్రి కొండా సురేఖ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని, ఎమ్మెల్యేనైనా తనకు , స్థానిక ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశం లేకుండానే నిర్ణయం తీసుకోవడంపై ఎమ్మెల్యే రాజేందర్రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనాది నుంచి అమ్మవారికి ఆగమశాస్త్రం ప్రకారం పూజలు జరుగుతున్నాయని, కొత్తగా బంగారు బోనం సంప్రదాయమేంటని ప్రశ్నించారు. బోనం సమర్పిస్తున్నందున ఎవరైనా మద్యం తాగి ఆలయానికి వస్తే , బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. వ్యక్తిగత రాజకీయాల కోసం భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని హితవు పలికారు. సీఎం రేవంత్రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళతామని స్పష్టం చేశారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915




# 1.93 లక్షల మంది రైతులకు 'భరోసా'

**జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల**

అక్షరదర్బార్, మహబూబాబాద్ : రైతుభరోసా పథకం కింద 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గాను మహబూబాబాద్ జిల్లాలోని 1 లక్ష 93 వేల 851 మంది రైతులకు ఇప్పటి వరకు రూ.202.49 కోట్లను వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో డీపీఆర్వో రాజేంద్రప్రసాద్, వ్యవసాయశాఖ ఏడీఏలు శ్రీనివాస్ రావు, మురళీలతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2025 సంవత్సరం జూన్ 20 వరకు ఎకరానికి రూ.6000ల చొప్పున రూ.202.49 కోట్ల రైతు భరోసా నిధులను వారి ఖాతాలో జమ చేశామని, ఇందులో భాగంగా 22,108 మంది ఆర్వోఎఫ్ఆర్ రైతులకు రూ.30.24 కోట్ల నిధులను పెట్టుబడి సహాయం కింద అందించడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించిన ఈ నిధులను రైతులు సకాలంలో ఎరువులు, విత్తనాలు, తదితర వ్యవసాయ పనులకు ఉపయోగించుకోవాలని తెలిపారు.





# అయినవాళ్లే కాలయముళ్లు

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరుస హత్యలు

- తమ బంధువులు, కుటుంబ సభ్యులపై దాడులు
- ఆస్తి తగాదాలు, వివాహేతర సంబంధాలే కారణం
- వరుస ఘటనలతో ఉలిక్కిపడుతున్న జనం
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న కేసులు

ఓ వివాహితుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్నదని మందలించిన తండ్రి హత్యకు కుమార్తె పథకం రచించింది. ఏకంగా ప్రియుడితో పాటు కుటుంబ సభ్యుల సహకారంతో తండ్రిని తాళ్లతో బంధించి పాశవికంగా దాడి చేసి హత్య చేశారు. దారుణమైన ఈ ఘటన ఈ నెల 18న మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జెండాలతండాలో చోటుచేసుకున్నది.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

బంగారు ఆభరణాలు, డబ్బు కోసం ప్రణయ్ అనే వ్యక్తి తన మేనత్త స్వరూపపై డంబెల్స్ దాడి చేసి హతమార్చిన ఘటన గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్ స్తంభంపల్లిలో కొద్ది రోజుల క్రితం చోటుచేసుకున్నది.

ఆస్తి తగాదాల నేపథ్యంలో పినతల్లిని గొడ్డలితో దారుణంగా నరికి భూపాల్ రెడ్డి అనే వ్యక్తి హత్య చేశాడు. ఇది ఈ నెల 11న హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం పెగడపల్లిలో జరిగింది.

వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ ప్రియుడితో కలిసి డాక్టర్ అయిన తన భర్తను వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య చేయించిన ఘటన కొద్ది నెలల క్రితం జరిగింది.

వివాహేతర సంబంధం నెరపుతున్నదనే వేధింపులను తాళలేక కూల్‌డ్రింక్‌లో విషం పెట్టి భార్య లకావత్ కవిత తన భర్త బాలును హతమార్చిన ఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పోటియాతండాలో చోటుచేసుకున్నది. ఈ ఘటన గతేడాది జరిగింది. కేసులో నిందితురాలు కవితకు వరంగల్ జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది.

* తనకు భూమి రాసిస్తానని రాసివ్వకుండా జాప్యం చేస్తున్నాడనే కోపంతో నరేశ్ తన మామ గట్టయ్యపై గొడ్డలితో దాడి చేశాడు. ఈ ఘటన మహబూబాబాద్ మండలం వీఎస్ లక్ష్మీపురంలో ఈనెల 11న చోటుచేసుకున్నది. ఘటనలో తీవ్రగాయాలపాలైన మామ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన పరిస్థితి విషమంగా ఉంది.

### మానవతా విలువలు పెరగాలి..

మనిషిలో మానవతా విలువలు పెరగాలి. అప్పుడే జీవనం బాగుంటుంది. సాఫీగా ముందుకు సాగుతుంది. భార్య, భర్త ఇద్దరూ ఇష్టం లేకుండా కలిసి జీవించడం చాలా కష్టం. అందుకే ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొని వివాహ బంధంతో ఒక్కటి కావాలి. అలా కాకుండా పెళ్లి చేసుకున్న తరువాత వారి జీవితంలో వేరేవారు చేరడంతో వివాహేతర సంబంధాలకు దారితీస్తోంది. పెరుగుతున్న ఆస్తి విలువతో డబ్బే ప్రధానంగా మారి రక్తసంబంధీకులనే హత్యచేసే స్థాయికి తీసుకొస్తుంది. మనకున్న దానితో సంతృప్తి చెందడం ప్రశాంత జీవనానికి ముఖ్యం. ఇది గ్రహిస్తే అసలు అనర్థాలే జరగవు.

- మానసిక వైద్య నిపుణులు

..ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వరుసగా హత్యలు, దాడులు చోటుచేసుకుంటున్నాయి. అయినవాళ్లే కాలయముళ్లై తమ వారిని పొట్టన పెట్టుకుంటున్నారు. కేవలం నెల వ్యవధిలో ఐదారు హత్యలు, దాడులు చోటుచేసుకోవడం కలకలం రేపుతున్నది. క్షణికావేశానికి గురై కొంతమంది ఇటువంటి హత్యలకు పాల్పడుతున్నారు. కుటుంబ సభ్యులే హంతకులుగా మారుతున్నారు. వివాహేతర సంబంధాలు, ఆస్తి తగదాలతో రక్త సంబంధీకులు, కట్టుకున్న భార్యాభర్తలు ఒకరినొకరు హతమార్చుకుంటున్న ఘటనలు వెలుగుచూడడం ఆందోళన కలిగిస్తోంది. వివాహేతర సంబంధాల వల్లే ఎక్కువగా హత్యలు జరుగుతున్నాయి. సహ ధర్మచారి వేరొకరితో శారీరక సంబంధం పెట్టుకోవడాన్ని తట్టుకోలేక క్షణికావేశానికి గురై హత్యలకు తెగబడుతున్నారు. తమ పిల్లలను అనాథలను చేస్తున్నారు.

### మారుతున్న హత్యల తీరు..

ప్రస్తుతం హత్యలు చేసేందుకు పన్నుతున్న పన్నాగాలు విస్తుగొలిపేలా ఉంటున్నాయి. వివాహేతర సంబంధాలతో భార్య, ప్రియుడితో కలిసి భర్తలను హతమార్చుతున్న ఘటనలు ఎక్కువగా బయటపడుతున్నాయి. వివాహ బంధంతో కలిసి ఉండేందుకు ఇష్టపడకపోవడం, విడిపోవాలంటే వెంటనే వీలుకాకపోవడం వల్ల కూడా హత్యలు పెరుగుతున్నాయి. మరోవైపు మద్యం, గంజాయి మత్తులో మనిషి విచక్షణ కోల్పోతుంటాడు. ఆ సమయంలో మాటామాటా పెరిగి హత్యలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఒక మనిషి హత్య చేసే పరిస్థితికి వచ్చాడంటే దాని చుట్టూ చాలావరకూ పరిణామాలు జరిగి ఉంటాయి. మద్యం మత్తులో జరిగిన ఘాతుకాలే అధికంగా ఉన్నాయి. పైగా జిల్లాలో విచ్చలవిడిగా పట్టుబడుతున్న గంజాయి చూస్తుంటే ఏ స్థాయిలో వినియోగిస్తున్నారో అర్థం అవుతోంది. అందుకే మద్యం మత్తులో ఉండేవారితో వీలైనంతగా వాదనలు పెట్టుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

### సెల్ ఫోన్లతో మరిన్ని అనర్థాలు..

సెల్ ఫోన్లను సద్వినియోగం కంటే దుర్వినియోగానికే ఎక్కువగా వినియోగిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫోన్లలో పరిచయమైన అపరిచిత వ్యక్తులతో మాటలు కలపడం, సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకోవడం అనేక అనర్థాలకు కారణమవుతున్నాయి. వేరే వారితో పెట్టుకునే వివాహేతర సంబంధాలు సజావుగా సాగుతున్న సంసారంలో చిచ్చులు పెడుతున్నాయి. హత్యలకు దారితీస్తున్నాయి. వివాహేతర సంబంధాలు, ఆస్తుల తగదాలతో హత్యలుచేసి పోలీసులను పక్కదారి పట్టించాలని చూస్తున్నారు. చివరికి కటకటాలపాలవుతున్నారు. హత్యలకు సహకరించిన వారికీ శిక్షలు పడుతున్నాయి. వారి కుటుంబాలు వీధినపడుతున్నాయి.



## 'రైతు భరోసా'తో

# రైతుల్లో ఆనందం

అక్షరదర్బార్, భూపాలపల్లి: ప్రభుత్వం అదనుకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను నేరుగా జమ చేయడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఈ మేరకు కలెక్టర్ ఇప్పటివరకు జమ అయిన రైతు భరోసా నిధుల వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు. వానకాలం సాగును పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో 1,09,034 మంది రైతులకు 114 కోట్ల 43 లక్షల 75 వేల 762 రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ నిధుల ద్వారా సాగు పనులను వేగవంతం చేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారన్నారు. రైతులు ఈ నిధులు తన ఖాతాలోకి చేరినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న కృషికి రైతాంగం స్పందిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.